
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com  సంపుటి :2  సంచిక: 30  హైదరాబాద్  21 సోమవారం, అక్టోబర్ 2024  పేజీలు: 8  రూ.3/-







## మీరెక్కడున్నా హైదరాబాద్‌ను, తెలంగాణను

# ప్రమోట్ చేయండి





-గచ్చిబౌలి ఐఎస్‌బీలో నాయకత్వ సదస్సు హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి -నాయకులకు తెగువ, త్యాగం అనే రెండు లక్షణాలు ఉండాలని వెల్లడి -గొప్ప పనులు చేయాలంటే తెగించాల్సిందేనని స్పష్టీకరణ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) నాయకత్వ సదస్సుకు హాజరయ్యారు. దీనిపై ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు.ఐఎస్ బీ ఈ ఏడాది 'నవ్య భారతదేశంలో నాయకత్వం' అనే అంశాన్ని ఎంపిక చేసుకోవడం అభినందనీయం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "నా ఉద్దేశం ప్రకారం... నాయకులకు రెండు ప్రధాన లక్షణాలు ఉండాలి. అవి తెగువ, త్యాగం. గొప్ప గొప్ప కార్యాలు సాధించాలంటే తెగించి నిర్ణయాలు తీసుకోవాలి. ఐఎస్‌బీ విద్యార్థులు అసాధారణ ప్రతిభాపాటవాలు ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఐఎస్ బీ విద్యార్థులకు నేనిచ్చే పిలుపు ఏంటంటే... ప్రపంచంలో మీరెక్కడ ఉన్నా హైదరాబాద్‌ను, తెలంగాణను ముందుకు తీసుకెళ్లేలా వ్యవహరించండి" అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. కాగా, ఐఎస్‌బీ సదస్సు సందర్భంగా రేవంత్ రెడ్డి ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రాంగణంలో ఓ మొక్కను నాటారు.

## భారత్‌తో కయ్యం.. ఆర్థిక సంక్షోభంతో

# అల్లాడుతున్న మాల్దీవులు..!

తెలంగాణ వీణ



మాల్దీవులు ఆర్థిక సంక్షోభంతో అల్లాడుతున్నది. ఆ దేశం పర్యాటకరంగంపైనే ఆధారపడి ఉన్నది. అయితే, గతకొద్ది ఆ దేశానికి పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గింది. దాంతో విదేశీ కరెన్సీకి భారీగా కొరత ఏప్పడింది. మాల్దీవులు ఇప్పుడు విదేశీ కరెన్సీకి సంబంధించి కొత్త నిబంధనలను రూపొందించింది. విదేశీ కరెన్సీ ద్వారా లావాదేవీల పద్ధతులు పరిమితం చేసింది. అలాగే, పర్యాటక సంస్థలు, బ్యాంకుల్లో విదేశీ మారకద్రవ్య నియంత్రణను నిర్బంధంగా అమలు చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా మాల్దీవుల ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుండడం గమనార్హం. ముఖ్యంగా భారత్‌తో సంబంధాల నేపథ్యంలో మాల్దీవులు ఆర్థిక పరిస్థితి పతనమైంది. నిజానికి మాల్దీవుల నుంచి 'ఇండియా ఔట్' క్యాంపెయిన్ నిర్వహించి అధికారంలోకి వచ్చిన మహ్మద్ ముయిజ్జు ప్రభుత్వ విధానాలతో మాల్దీవులను సందర్శించే పర్యాటకుల సంఖ్య భారీగా తగ్గిపోయింది.దేశ ఆర్థిక

మిగతా

## తైవాన్‌పై సైనిక చర్యకు

# డ్రాగన్ రెడీ..


యుద్ధానికి సన్నద్ధం కావాలంటూ జీ జిన్ పింగ్ పిలుపు.!

తెలంగాణ వీణ



ఈ వారంలో యుద్ధానికి సిద్ధం కావాలంటూ చైనా అధ్యక్షుడు జీ జిన్ పింగ్ అన్నారని డ్రాగన్ జాతీయ మీడియా వార్తా కథనాలు ప్రచురించింది.తైవాన్‌కు, చైనాకు మధ్య చెడిందా.. అంటే అవుననే సమాధానమే వస్తోంది. పశ్చిమ దేశాల మద్దతుతో డ్రాగన్‌తో ఢీ అంటే ఢీ అంటున్నది తైవాన్. ఈ వారంలో యుద్ధానికి సిద్ధం కావాలంటూ చైనా అధ్యక్షుడు జీ జిన్ పింగ్ అన్నారని డ్రాగన్ జాతీయ మీడియా వార్తా కథనాలు ప్రచురించింది.

మిగతా 2లో.




## గ్రూప్-1, ముత్యాలమ్మ ఆలయం ఘటనలతో

# హైదరాబాద్ అట్టుడుకుతోంది

## రేవంత్ సర్కారుపై ధ్వజమెత్తిన కిషన్ రెడ్డి

-వీహెచ్ పీ కార్యకర్తలను ఉగ్రవాదులను కొట్టినట్టు కొట్టారన్న కిషన్ రెడ్డి-నిరసన తెలిపే హక్కు కూడా లేదా అంటూ ఆగ్రహం

తెలంగాణ వీణ

గ్రూప్-1 అభ్యర్థుల విషయంలో ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని హితవు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్ర బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మరోసారి ధ్వజమెత్తారు. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనలు, సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం ఘటనతో హైదరాబాద్ అట్టుడుకుతోందని అన్నారు.

మిగతా 2లో.



## రేవంత్ రెడ్డి ముందే చెప్పాడు...

## ఆయనను అనడానికి వీల్లేదు:

# కేటీఆర్ వ్యంగ్యం



అలయ్ బలయ్ నిర్వహించిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి

హాజరైన కేటీఆర్ - రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు

ఆడపిల్లలను మోసం చేసినవాడు బాగుపడడు అంటూ వ్యాఖ్యలు

మిగతా 2లో.

తెలంగాణ వీణ

ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నేడు దసరా సమ్మేళనం అలయ్ బలయ్ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు హాజరైన ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర ప్రసంగం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై తనదైన శైలిలో విమర్శనాస్త్రాలు సంధించారు.రేవంత్ రెడ్డి చెప్పేది ప్రతిదీ అబద్ధమేనని అన్నారు. ఒకటి, రెండు కాదు... అన్నీ అబద్ధపు హామీలే... మోసం చేస్తానని రేవంత్ రెడ్డి ముందే చెప్పాడు... అందుకే ఆయనను ఏమీ అనడానికి వీల్లేదు అంటూ కేటీఆర్ ఎత్తిపొడిచారు.

# పచ్చని పల్లెల్లో గంజాయి భూతం

## చెడు వ్యసనాలకు బానిసవుతున్న యువత....

## సరిహద్దులు దాటి గంజాయి రవాణా....

## గంజాయి మత్తులో కొందరు యువకులు....

**మహాదేవపూర్ తెలంగాణ వీణ అక్టోబర్ 20**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పలు గ్రామాల్లో గంజాయి మత్తు యువకులను వీడటం లేదు. ఓ వైపు పోలీసులు యువతను గంజాయి మత్తు నుండి కాపాడాలని ప్రయత్నిస్తున్నప్పటినీ యువత మాత్రం గంజాయిని విడటం లేదు. గంజాయికి బానిసైతే ఆరోగ్యం చెడిపోవడంతో పాటు, కుటుంబాలు రోడ్డున పడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. పలుమార్లు పోలీస్ యంత్రాంగం గంజాయి పై ప్రత్యేక దృష్టి పెట్టి యువతకు కౌన్సిలింగ్ ఇస్తున్నప్పటికీ యువత మాత్రం చెడు దారులనే ఎంచుకుంటున్నారు. సుమారు వారం రోజుల క్రితం మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు గంజాయి సేవిస్తుండగా పక్క గ్రామానికి చెందిన యువకులతో మాట మాట పెరిగి గొడవకు దారి తీసినట్టు సమాచారం. ఈ విషయం స్థానిక పోలీస్ స్టేషన్ వరకు వెళ్లినట్టు కూడా సమాచారం. ఇంతలా బరితెగించి గంజాయి మత్తుకు యువత బానిస అవుతున్నారంటే పరిస్థితి ఎంతలా చేజారిందో అర్థం చేసుకోవచ్చు. నిషేధిత గంజాయిని అరికట్టి పచ్చని పల్లెల్లో చిచ్చు రేపుతున్న గంజాయి మహమ్మారిని నామరూపం లేకుండా చేయాలని పోలీసులు ప్రయత్నిస్తున్నప్పటికీ వారి ప్రయత్నం నీరు గారి పోతుందనే చెప్పొచ్చు. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలపై పటిష్ట నిఘ పెంచి గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తే కాస్తయినా గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేయొచ్చు. పచ్చని పల్లెల్లో విచ్చలవిడిగా గంజాయి గుప్పు మంటుందననే ఆరోపణలు సైతం ప్రజల్లో గుప్పుమంటున్నాయి. అధికారులు యువతను గంజాయి మత్తు నుండి వదిలించి సక్రమమైన మార్గం వైపు నడిపించాలని పలువురు కోరుతున్నారు.



# అభివృద్ధి ప్రధాత పేరూరి సత్యనారాయణ మరణం గ్రామానికి తీరని లోటు.

**తెలంగాణ వీణ గరిడేపల్లి అక్టోబర్ 20**

గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామ అభివృద్ధికి దాత గా అనేక రకాలుగా సహాయం చేసిన పేరూరి సత్యనారాయణ మరణం గ్రామానికి తీరని లోటు అని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం మరణించిన పేరూరి సత్యనారాయణ భౌతిక కాయానికి గ్రామ ప్రజలు కన్నీటి తో ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామం లో జరిగిన ప్రతి అభివృద్ధి లో ఆయన పాత్ర వున్నదని, గ్రామం లో మంచినీటి ట్యాంక్ నిర్మాణం కొరకు స్థలం ఇచ్చినాడని, హాస్పటల్ నిర్మాణం కొరకు స్థలం, హరిజన వాడలో బడి నిర్మాణం కొరకు స్థలం ఇచ్చినాడని, స్కూల్స్ లో జాతీయ నాయకులు మహాత్మాగాంధీ, నెహ్రూ విగ్రహాలు వేయించినాడని, గ్రామం లో బొడ్రాయి, ధ్వజ స్తంభంలను 20 లక్షల రూపాయలు తన స్వంతం గా ఖర్చు పెట్టి వేయించినాడని, గ్రామ రామాలయం లో దూప దీప నైవేద్యం ల కొరకు రెండు ఎకరాల భూమిని దాతగా ఇచ్చినాడని, గ్రామం లో జరిగిన ప్రతి అభివృద్ధి కి తన వంతుగా ప్రతి దానికి సహాయం చేసి దాత గా పేరు ఘడించిన ఆయన మరణాన్ని గ్రామ ప్రజలు జీర్ణించుకోలేక పోవుచున్నారని ఆయన అన్నారు.

ఆయన తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సీనియర్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు పాల్వాయి రామ కోటేశ్వరరావు శిష్యుడు గా నాటి నుండి నేటి వరకు 50 సంవత్సరాలు గా సిపిఐ పార్టీ సభ్యులు గా కొనసాగుచు పార్టీ కి సేవ చేసినాడని, వారి సేవలను గుర్తు చేసుకుంటూ, సిపిఐ గ్రామ, మండల కమిటీలు విప్లవ జోహార్లు అర్పించారు. గ్రామ ప్రజలు పనులన్నీటిని బంద్ చేసుకొని పేరూరి సత్యనారాయణ అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో కడియాల అప్పయ్య, గోధుమల మల్లచారీ, ఈద సైదులు, పంగ గోవిందు, గుర్రం జయమ్మ, చింతకాయల శ్రీను, కీసర చిన్న వెంకయ్య, నందిపాటి సైదులు టీచర్, జొన్నలగడ్డ తిరపయ్య, వారి కుటుంబ సభ్యులు, బందు మిత్రులు, గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన ఖేలో ఇండియా క్రీడాకారులు

**సుల్తానాబాద్ అక్టోబర్-20 తెలంగాణ వీణ**

ఆదివారం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం లో జరిగిన ఖో ఖో లో అండర్ 18 జూనియర్ విభాగంలో సుల్తానాబాద్ చెందిన ఖో ఖో ఖేలో ఇండియా క్రీడాకారులు కే మహాలక్ష్మి, శ్వేత శ్రీ, అజయ్ లు ఎంపిక కావడం జరిగింది,రాష్ట్రస్థాయి కి ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ ఇరవై ఎనిమిది ఇరవై తొమ్మిది ముప్పై న మహబూబ్ నగర్ లో జరగబోయే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఎంపికైన క్రీడాకారులను డివైఎస్ఓ సురేష్, ఖేలో ఇండియా కోచ్ గెల్లు మధుకర్ యాదవ్ సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్ , ఖో ఖో గురువులు వెంకట ఉమాపతి గాజుల రాయమల్లు, సీనియర్ క్రీడాకారులు అంతటి శంకరయ్య పి డి, బిట్ర శ్రీనివాస్, దాసరి రమేష్, పారుపల్లి గుణపతి, బైరకోని రవీందర్, పాక మహేష్, సిలివేరి మహేందర్, ఆలేటి సంపత్, రాజ్ కుమార్, ప్రసాద్, ఇక్బాల్, పి డి ప్రణయ్,అజ్జు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సుల్తానాబాద్ క్రీడా అభిమానులు క్రీడాకారులను అభినందించడం జరిగింది..



# మహా కుంభమేళాలో భక్తులకు ఏడంచెల భద్రత..



కుంభమేళాలో పాల్గొనడం హిందువుల కల. జనవరి 13న మహా కుంభమేళా మొదలై.. ఫిబ్రవరి 26 వరకు సాగనున్నది. ప్రపంచం నలుమూలల నుంచి హిందువులు మహా కుంభమేళాకు తరలిరానున్నారు. ఇప్పటికే సన్నాహాలు మొదలయ్యాయి. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మహా కుంభమేళాకు అంతర్జాతీయ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు భారీ భద్రతా చర్యలు చేపడుతున్నారు. ఈ సారి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఏడు అంచెల్లో భద్రత కల్పించనున్నారు. ఇందులో 37వేల మందికిపైగా పోలీసులను మోహరించనున్నారు. జాతర సమయంలో 10 రకాల భద్రతా కార్యకలాపాలను సైతం నిర్వహించనున్నారు. భక్తుల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. కుంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు శరవేగంగా సన్నాహాలు జరుగుతున్నాయి. ఇటీవల, సీఎం యోగి స్వయంగా ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించి మహా కుంభానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతకు సంబంధించి అధికారులతో ముఖ్యమైన సమావేశం నిర్వహించి సన్నాహాలను సమీక్షించారు. ప్రతి స్థాయిలో భక్తుల భద్రతకు సంబంధించి కచ్చితమైన మార్గదర్శకాలు జారీ చేశారు. సీఎం యోగి ఆదేశాల మేరకు అధికారులు మహాకుంభానికి ఏడు అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తక్షణమే కాకుండా సకాలంలో స్పందించేలా ఏర్పాట్లుండాలని ఆదేశించారు.

**ఏడంచెల భద్రత ఇలా..**

కుంభోత్సవాలకు యూపీ ప్రభుత్వం ఏడెంచల భద్రత కల్పిస్తున్నది. తొలి రౌండ్‌లో ఆరిజిన్ పాయింట్ వద్ద తనిఖీలు చేపడుతారు. రెండోరౌండ్‌లో రైళ్లు, బస్సులు, ప్రైవేటు వాహనాలను తనిఖీ చేస్తారు. మూడోరౌండ్ రాష్ట్ర సరిహద్దుల వద్ద సమగ్రంగా తనిఖీలు జరుగుతాయి. నాల్గో రౌండ్‌లో జోన్ సరిహద్దులు, టోల్ ప్లాజాల వద్ద సోదాలు సాగుతాయి. ఐదోరౌండ్‌లో ప్రయాగ్‌రాజ్ కమిషనరేట్ సరిహద్దులో తనిఖీలు చేస్తారు. ఆరవ అంచెలో ఔటర్ ఫెయిర్ ఏరియాలో తనిఖీలు, ఏడో రౌండ్‌లో ఇంటీరియర్, ఐసోలేషన్ కార్డెన్ సెర్చ్‌లు కొనసాగుతాయి. 2025 మహా కుంభానికి హాజరయ్యే భక్తుల భద్రత కోసం మొత్తం 37,611 మంది పోలీసులు విధులు నిర్వర్తించనున్నారు. వీరిలో మహా కుంభమేళా ప్రాంతానికి 22,953 మంది పోలీసులు, కమిషనరేట్‌కు 6,887 మంది, జీఆర్‌పీకి చెందిన 7,771 మంది పోలీసులను నియమించనున్నారు.

అదే సమయంలో మహిళా భక్తుల భద్రత కోసం 1,378 మంది మహిళా పోలీసులను నియమించనున్నారు. గత కుంభమేళా కంటే ఈ సారి భారీ సంఖ్యలో పోలీసులను మోహరిస్తున్నారు. 2013 మహాకుంభమేళాలో 22,998 మంది పోలీసులను మోహరించగా.. గతంలో పోలిస్తే 14,713 మందిని అదనంగా నియమించనున్నారు. 2019 అర్ధ కుంభ్‌మేళాలో 27,550 మంది పోలీసులతో పోలిస్తే 10,061 మంది పోలీసులను అదనంగా వినియోగిస్తున్నారు. ఇందులో సివిల్ పోలీసులు 18479 మంది, మహిళా సిబ్బంది 1,378 మంది, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది 1,405 మందిని వినియోగించనున్నారు. ఇక సాయుధ పోలీసులు 1158, మౌంటెడ్ పోలీస్ 146 మంది, రవాణా శాఖ నుంచి 230 మంది, ఎల్ఐయుకు 510 మంది, వాటర్ పోలీస్ 340 మంది, హోంగార్డులు 13,965 మందిని మోహరిస్తారు. ఇంటెలిజెన్స్ యూనిట్ నిమిషానికో నివేదిక అందించనున్నది.

**భద్రత వ్యూహం సిద్ధం**

మహాకుంభ్ 2025 భద్రత పరంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, నిర్భయంగా యాత్రను పూర్తి చేసుకొని తిరిగి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్‌తో పాటు, ప్రయాగ్‌రాజ్‌కు చేరుకునే ప్రతి వ్యక్తి కార్యకలాపాలకు సంబంధించి భద్రతా సిబ్బంది పూర్తి నిఘా వేసి ఉంచనున్నారు. వివిధ విభాగాల పోలీసులు స్థానిక నిఘా విభాగాలతో నిరంతరం టచ్‌లో ఉంటూ పర్యవేక్షిస్తారు. కుంభమేళ సమయంలో 10 రకాల బందోబస్తును కూడా నిర్వహిస్తారు. దీంతో భక్తులు అడుగడుగునా రక్షణ లభించనున్నది. ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ అండ్ కమాండ్ సెంటర్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన సీసీటీవీ కెమెరాల ద్వారా ఫొటోలు, గుర్తింపు, టీఎస్‌పీ (టెక్నికల్ సర్వీస్ ప్రొవైడర్) ద్వారా పర్యవేక్షణ జరుగనున్నది.

## భారత్‌తో కయ్యం.. ఆర్థిక సంక్షోభంతో అల్లాడుతున్న మాల్దీవులు..!

మొదటి పేజీ తరువాయి

గత నెలలోనే ఇస్లామిక్ బాండ్ల చెల్లింపులో జాప్యం కారణంగా మాల్దీవులు డిఫాల్ట్ అయ్యే ప్రమాదం అంచున ఉండగా.. భారత్ 50 మిలియన్ డాలర్ల వడ్డీ లేని రుణం ఇవ్వడంతో సంక్షోభం నుంచి బయటపడింది. అయితే, విదేశీ మారకద్రవ్యం నిల్వలు తరిగిపోతున్న నేపథ్యంలో మాల్దీవుల దిగుమతి ఖర్చులు గణనీయంగా పెరిగాయి. ఈ క్రమంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ మాల్దీవ్స్, మానిటరీ అథారిటీ ఆఫ్ మాల్దీవ్స్ అక్టోబర్ 1 నుంచి కొన్ని కొత్త నిబంధనలను అమలులోకి తీసుకువచ్చాయి. పర్యాటక పరిశ్రమ విదేశీ కరెన్సీ ద్వారా సేకరించిన మొత్తాన్ని స్థానిక బ్యాంకుల్లో డిపాజిట్ చేయడం అవసరం. ఆగస్టులోనే డాలర్ల వ్యయంపై కఠిన పరిమితి విధించిన మాల్దీవుల మానిటరీ అథారిటీ.. ఈ సారి డాలర్ల కొరత కారణంగా స్థానిక ధివేహి భాషలో కొత్త నిబంధనలను ప్రకటించింది. మాల్దీవుల్లోని అన్ని లావాదేవీలు మాల్దీవుల రుఫియాలో జరగాలని.. విదేశీ కరెన్సీలో తప్పనిసరిగా చేయాల్సిన లావాదేవీలకు మాత్రమే మినహాయింపును ఇచ్చింది.

## రియల్ ఎస్టేట్‌కు హైడ్రా భరోసా

మొదటి పేజీ తరువాయి

గ్రేటర్ పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలతో సంచలనం సృష్టించిన హైడ్రా తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది. కూల్చివేతలకు సంబంధించి రియల్ ఎస్టేట్ వర్గాల్లో నెలకొన్న భయాందోళనలపై స్పష్టతనిచ్చింది. అనుమతులు ఉన్న నిర్మాణాలను కూల్చివేయబోమని, చట్టబద్ధంగా చేపట్టిన వెంచర్ల విషయంలో ఆందోళన అక్కర్లేదని భరోసా కల్పించింది.రియల్ ఎస్టేట్‌కు భరోసా కల్పించేలా సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఇచ్చిన ఆదేశాలకు కట్టుబడి ఉంటామని ప్రకటనలో పేర్కొంది. 'చెరువుల వద్ద అనుమతులున్న నిర్మాణాలను కూడా హైడ్రా కూల్చివేస్తుందంటూ ప్రచారం జరుగుతోంది. అయితే, చెల్లుబాటయ్యే అనుమతులున్న నిర్మాణాలను కూల్చివేయడం జరగదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. సీఎం ఆదేశాలకు హైడ్రా కట్టుబడి ఉంది" అని హైడ్రా స్పష్టం చేసింది.

## తైవాన్‌పై సైనిక చర్యకు డ్రాగన్ రెడీ..

మొదటి పేజీ తరువాయి

తైవాన్ చుట్టూ చైనా భారీ స్థాయిలో సైనిక విన్యాసాలు నిర్వహించిన తర్వాత జీ జిన్ పింగ్ ఈ వ్యాఖ్యలు చేయడంతో ప్రాధాన్యం ఏర్పడింది. ఈ వారం పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ రాకెట్ ఫోర్స్ బ్రిగేడ్‌ను సందర్శించినప్పుడు జీ జిన్ పింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు.'సైన్యానికి యుద్ధ సామర్థ్యం కలిగించేలా యుద్ధానికి సిద్ధంగా ఉండేందుకు మిలిటరీ శిక్షణ సమగ్రంగా బలోపేతం చేసుకోవాలి' అని జీ జిన్ పింగ్ అన్నట్లు ప్రభుత్వ అధికార టీవీ చానెల్ వార్త ప్రసారం చేసింది. సైనికులు తప్పనిసరిగా తమ యుద్ధ నైపుణ్యాన్ని, వ్యూహాలను పెంచుకోవాలని ఆయన చెప్పారు. కొంత కాలంగా తైవాన్ తమ భూభాగంలో భాగమేనని చైనా వాదిస్తోంది. గత సోమవారం తైవాన్ నలు దిక్కులా యుద్ధ విమానాలు, డ్రోన్‌లు, యుద్ధ నౌకలు, కోస్ట్ గార్డు నౌకలను మోహరించింది.గత రెండేండ్లలో భారీస్థాయిలో తైవాన్ చుట్టూ సరిహద్దుల్లో చైనా సైనిక విన్యాసాలు నిర్వహించడం నాలుగో సారి. తైవాన్‌ను స్వాధీనం చేసుకునేందుకు బల ప్రయోగం చేసేందుకు వెనుకాడబోమని చైనా అధికార కమ్యూనిస్టు పార్టీ నేతలు చెబుతున్నారు. దేశ వ్యూహాత్మక, కీల ప్రయోజనాల పరిరక్షణకు మిలిటరీ తప్పనిసరిగా సమర్థవంతంగా పని చేయాలని జీ జిన్ పింగ్ అన్నట్లు అధికార టీవీ పేర్కొంది. 1949 నుంచి చైనా, తైవాన్ మధ్య వివాదం కొనసాగుతున్నది.

## ఢిల్లీ వాయు కాలుష్యానికి కారణాలివే..

మొదటి పేజీ తరువాయి

యమునా నదీ తీరాన ప్రత్యేకించి కాళింది కుంజ్ వంటి ప్రాంతాల్లో చిక్కని విష రసాయనాల లేయర్లు ఏర్పడ్డాయని పరిశోధనల్లో తేలింది.హర్యానాలో బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వం వల్లే ఢిల్లీలో వాయు నాణ్యత పడిపోతున్నదని ఆమె ఆరోపించారు. ఢిల్లీలోని కౌసంబీ బస్ డిపో నుంచి ఢిల్లీ-ఘజియాబాద్ సరిహద్దుల మీదుగా వేల డీజిల్ బస్సులు ప్రయాణం చేస్తాయని, హర్యానాలో రైతులు ప్యాడీ స్టబుల్ దహనం చేయడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. కానీ, ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ సారధ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ వల్లే ప్రజలకు సాయం చేస్తుందన్నారు.

## గిరిజనుల హక్కులపై మీ వైఖరేంటి..

మొదటి పేజీ తరువాయి

అలాగే ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ అమలుపై బీజేపీ వైఖరేమిటో చెప్పాలన్నారు. జార?ండ్ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి బీజేపీ ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళా సాధికారత గురించి మాట్లాడుతున్న సీఎం హేమంత్ సోరెన్ ఒక్కరేనన్నారు. వచ్చేనెల 13, 20 తేదీల్లో జార?ండ్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయి. వచ్చేనెల 23న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

## రేవంత్ రెడ్డి ముందే చెప్పాడు... ఆయనను అనడానికి వీల్లేదు: కేటీఆర్ వ్యంగ్యం

మొదటి పేజీ తరువాయి

"మహిళలకు తులం బంగారం అన్నాడు... ఏమైంది? గత 11 నెలల్లో 4 లక్షల వివాహాలు జరిగాయి... త్వరలో మరో 2 లక్షల పెళ్లిళ్లు జరగనున్నాయి. ఇప్పటికైనా తులం బంగారం ఇవ్వాలి. ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తానని కూడా చెప్పాడు... ఆడపిల్లలను మోసం చేసినవాడు బాగుపడడు. ఇంట్లో వృద్ధులకు, కోడలికి పింఛను అన్నాడు... ఒక్కరికైనా ఇచ్చాడా? ఉచిత బస్సు ప్రయాణం అన్నాడు... ఆ ఉచిత ప్రయాణాల్లో ఆడవాళ్లు కొట్టుకునే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ఈ 11 నెలల్లో ఒక్క మంచి పని అయినా చేశాడా? మంత్రిగా కూడా అనుభవం లేదు... ఏంచేస్తావంటే ఏముంది... గుంపు మేస్త్రీ మాదిరిగా పనిచేస్తా అన్నాడు! ఇప్పుడొచ్చి అందరి ఇళ్లను కూలగొడుతున్నాడు.సోనియా గాంధీని నాడు బలిదేవత అన్నాడు, రాహుల్ గాంధీని ముద్దపప్పు అన్నాడు... కాంగ్రెస్ పార్టీని కుంభకోణాల పార్టీ అన్నాడు... ఇప్పుడు సోనియా గాంధీని దేవత అంటున్నాడు.రెండు పంటలకు కాదు, మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలని రేవంత్ రెడ్డి గతంలో చెప్పాడు. కాంగ్రెస్ వస్తే రూ.15 వేలు ఇస్తాం అన్నాడు. కానీ రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల చావు కబురు చల్లగా చెప్పాడు. రైతు భరోసా ఏదీ అంటే ఈ ఖరీఫ్ సీజన్ కు పైసలు లేవు అన్నాడు. ఖరీఫ్ రైతు భరోసా ఎగ్గొడుతున్నాం అంటూ సిగ్గులేకుండా చెప్పాడు. ఇప్పుడు రుణమాఫీ లేదు, బోనస్ లేదు... రైతు భరోసా రాదు.25 సార్లు ఢిల్లీ వెళ్లాడు... 25 పైసలు కూడా తెచ్చుకోలేదు. రాష్ట్రమంతా నాశనం చేస్తున్నాడు. అశోక్ నగర్ లో విద్యార్థులు ఆందోళన చేస్తున్నది సోషల్ మీడియాలో చూస్తున్నాం... కానీ ప్రధాన మీడియాలో చూపించడంలేదు. మరో రెండు నెలలు గడిస్తే ఏడాది అవుతుంది... ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలో ఇచ్చారో చెప్పాలి.రాహుల్ గాంధీ గతేడాది అశోక్ నగర్ వచ్చి ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పలేదా? పిల్లలకు ఉద్యోగాల సంగతేమో కానీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయి. వీళ్లు ఇచ్చిన జీవో 29తో రిజర్వేషన్ల అంశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతుంది. ఇప్పుడు ఆ విద్యార్థులను కొడుతున్న పోలీసులు జాగ్రత్తగా ఉండాలి... ఆ విద్యార్థుల్లోంచే మీ బాస్ లు (భావి ఐపీఎస్ లు) వస్తారన్న విషయం గుర్తుంచుకోవాలి" అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు."గత ఎన్నికల్లో ఓటమిపాలవడానికి మనం కూడా చిన్న తప్పులు కొన్ని చేశాం. ఒక్కోసారి ఓటమి కూడా మంచిదే. మోసపోయామంటూ దసరా రోజున రాష్ట్రమంతటా ప్రజలు బాధపడ్డారు. అందరూ కేసీఆర్ ను గుర్తుచేసుకున్నారు" అంటూ కేటీఆర్ వివరించారు.

## గ్రూప్-1, ముత్యాలమ్మ ఆలయం ఘటనలతో హైదరాబాద్ అట్టుడుకుతోంది

మొదటి పేజీ తరువాయి

నిన్న సికింద్రాబాద్ లో వీహెచ్ పీ కార్యకర్తలపై విచక్షణ రహితంగా లాఠీచార్జి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిని ఉగ్రవాదులను కొట్టినట్టు కొట్టారని విమర్శించారు. నగరంలో పలు హిందూ పండుగలపై ఆంక్షలు విధించారని, కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా? అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. హిందువులపై ఎందుకీ వివక్ష వైఖరి? అంటూ ధ్వజమెత్తారు. ఇక, గ్రూప్-1 అభ్యర్థులపైనా లాఠీలు ఝుళిపించారని, ఇంతకంటే దారుణం ఉంటుందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇకనైనా గ్రూప్-1 అభ్యర్థుల విషయంలో తన మొండి వైఖరి వీడాలని కిషన్ రెడ్డి హితవు పలికారు.

తెలంగాణవీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి : మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

**తెలంగాణ వీణ / అక్టోబర్ 20 మిర్యాలగూడ**

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర రాజు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని జనయేత్రీ ఫౌండేషన్, మిర్యాలగూడ షి టీమ్ ఆధ్వర్యంలో కైరేలి పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన డ్రగ్స్, ఆన్లైన్ బెట్టింగ్ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా యువకులు తమ జీవితాలు బాగుపడాలన్నా నాశనం కావాలన్నా 9,10 తరగతులు ఒక మలుపు అన్నారు. విద్యార్థులు, యువత బుద్ధిగా చదువుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటే వారి జీవితం బాగుపడుతుందన్నారు. ప్రభుత్వం మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దని, మాదక ద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత అన్నారు. యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం వల్ల దైనందిన విషయాలపై దృష్టి పెట్టకుండా క్రమేపీ ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారి, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం ప్రతీ ఒక్కరు గమనించాలన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని, ఇప్పటి నుంచే తమ భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలని సూచించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు కష్టపడి చదువుకోవాలని, చెడు మార్గంలో వెళ్లొద్దని సూచించారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే ఎలాంటి వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా ట్రోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ కోసం చేసే ప్రతి కార్యక్రమానికి మా పోలీస్ వ్యవస్థ ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు, జనయేత్రిఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత తన జీవితాన్ని నాశనం చేసుకోకుండా చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు ఈ వ్యసనాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవ్వడమే కాకుండా వారి కుటుంబాలు తీవ్ర నష్టపోతాయని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి పయనంలో నడవాలని సూచించారు. ఈ సదస్సులో షీ టీం ఎస్సై నరేష్, ఏఎస్ఐ బిక్షం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, వడ్త్య వెంకట్ రామ్, ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు పల్లె కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి, తాజ్ బాబా, ఫౌండేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాజాల కృష్ణ, ఫౌండేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, కైరేలి పాఠశాల కరస్పాండెంట్ షేక్ అహ్మద్, డాక్టర్ బాలాజీ, అడ్వకేట్లు జాకీర్, శ్రీధర్ గౌడ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, వరంగల్ జిల్లా జాన యేత్రి ఫౌండేషన్ అధ్యక్షులు రహీం ఖాన్, ఆరీగుద్దీన్, యాదగిరి, షాహిద్, రఫీ, చరణ్, రాఘవ, అలీముద్దీన్, అమీర్ అలీ, రషీద్ , సోహేల్ , హేమ్లు, అభినందన, వెంకట్,కొత్తపల్లి సైదులు, సందీప్, ,షేర్ హౌస్, లింగరాజు, చిలుక విజయ్, సైదులు, ద్రోణాచారి లక్ష్మణ్, మస్తాన్ ,అంజి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల పక్షపాతంగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్

**రామాయంపేట తెలంగాణ వీణ**

రామాయంపేట పట్టణం టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్ తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు నిరసనలు తెలపడానికి ఎలాంటి నైతిక హక్కు లేదన్నారు బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలు చేయని అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసి చూపిస్తుందన్నారు.బిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీలు వారి ఉనికిని కాపాడుకునేందుకే గత ఎంపీ ఎన్నికల్లో 40 శాతం ఓట్లు తెచ్చుకోవడానికి మెజార్టీ కొరకు పోటీ పడ్డాయన్నారు. నిజానికి రైతుల పట్ల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పక్షాన నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ కోసం అమలు చేయడం జరిగిందన్నారు. మిగిలిన 9 వేల కోట్ల రూపాయలు కూడా అడ్వాన్స్ గానే రైతుల కోసం ఉన్నాయన్నారు. 22 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. నిజానికి రైతులకు రైతుబంధు ఇవ్వవలసి ఉందన్నారు కాని గత ప్రభుత్వం చేసిన అప్పులు ఎన్నో లోటు బడ్జెట్ గా చేసింది. దాన్ని 100% పూడ్చి నెరవేరిచే దిశగా రైతులకు న్యాయం చేస్తామన్నారు. గత ఎన్నికల్లోనే బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా భూస్థాపితం అయిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కలిసి పని చేసిన కాంగ్రెస్ పార్టీని ఏం చేయలేవని భవిష్యత్తు అంతా కాంగ్రెస్ దే అన్నారు నిరుద్యోగులకు 50.వేల ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చిందన్నారు. నిరుద్యోగులకు గ్రూపు వన్ ఎగ్జామ్ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ తరఫున నిరుద్యోగులకు న్యాయం చేస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నిరసన కార్యక్రమాలలో నాయకులు తప్ప రైతులు ఎవరూ లేరని ఆయన అన్నారు. అలాగే రామాయంపేటలో ఆర్టీసీ బస్టాండ్ కొరకు గత 20 సంవత్సరాల క్రితం మే భూమి పూజ చేయడం జరిగిందని అన్నారు. శాటిలైట్ ఎక్స్ ప్రెస్ బస్టాండ్ ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు వినతిపత్రాన్ని కూడా అందజేశామని వారు తెలిపారు.శాటిలైట్ బస్టాండ్ అంటే బస్సులు ఎక్కడినుండి ఎక్కడి వరకు వస్తున్నాయని



బస్టాండ్ లో స్క్రోలింగ్ లో ప్రయాణికులు తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. దాంతోపాటు ఎక్స్ ప్రెస్ బస్ స్టాప్ కూడా బైపాస్ రోడ్ లో ఏర్పాటు చేయడానికి పూనుకున్నామన్నారు.ఈ విషయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రికి ఎమ్మెల్యేకు కూడా విన్నవించినట్లు తెలిపారు. రామయంపేట ప్రాంతంలో శాటిలైట్ ఎక్స్ ప్రెస్ బస్టాండ్ కొరకు తాము కృషి చేస్తున్నట్లు ఆయన తెలియపరచారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్, టిపిసి జిల్లా సేవల అధ్యక్షుడు జహీరుద్దీన్, కోనాపూర్ సొసైటీ డైరెక్టర్ మామిడి సిద్ధ రాములు, ఓబిసి సెల్ జిల్లా కన్వీనర్ విప్లవ కుమార్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ బైరం శంకర్ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ బోట్ల బాబు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బైరంకుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిక్షపతి పుట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా,నిరసన కార్యక్రమం

రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతూ గరిడేపల్లి ప్రధాన కూడలి లో ధర్నా

కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ నిరసన

**తెలంగాణ వీణ గరిడేపల్లి అక్టోబర్**

రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా నేడు గరిడేపల్లి మండల కేంద్రం లో నిరసన కార్యక్రమం చేపట్టిన బీఆర్ఎస్.

బీఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి వర్యులు జగదీశ్వర్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు గౌరవ మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మరియు %దీ=నా% రాష్ట్ర నాయకులు, హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయ కర్త శ్రీ ఒంటెద్దు నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు గుగులోతు కృష్ణ నాయక్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ప్రభుత్వ తీరుకి నిరసనగా దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన తెలుపడం జరిగింది.. రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎకరానికి రూ:15వేల రూపాయిలు రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండిస్తూ గుగులోతు కృష్ణ నాయక్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు హామీ ఇచ్చి ఏ ఒక్కటీ సరిగ్గా నెరవేర్చకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందికి గురిచేస్తుందని, రైతే రాజు అనీ ఇప్పుడు నిదానాన్ని మరిచి కాంగ్రెస్ పార్టీ ఆ రైతుకు ఇవ్వవలసిన వర్షాకాల రైతు భరోసా 15వేల రూపాయలు ఎగ్గొట్టి రైతులను మోసం చేశారు అన్నారు,

పెన్షన్ లో నెలకు 4వేల రూపాయిలు , వికలాంగులకు 6వేల రూపాయిలు, కల్యాణ లక్ష్మి,లక్ష రూపాయలు తులం బంగారం,నిరుద్యోగ భృతి, రైతులు పండించిన పంటలకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తానని చెప్పి ఇవ్వలేదని అన్నారు.







# బకాయి డీ ఏ లను వెంటనే విడుదల చేయాలి.

(తెలంగాణ వీణ అక్టోబర్ 20)




తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావల్సిన నాలుగు బకాయి డీఏ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టి.జి.బి.టి.ఎఫ్.రాష్ట్ర అధ్యక్షుడు రాం. రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటనలో "డిమాండ్" చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి ఫీజు రీయెంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ ను కూడా విడుదల చేయాలని కోరారు.సకాలంలో విడుదల చేయకపోవడంతో నిరుపేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తద్వారా ఆ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు.ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజుల కోసం వారి తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థుల కలలను నిర్వీర్యం చేశారు.ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సంబంధించిన డీఏలను సకాలంలో అందజేయకపోవడంతో ఉద్యోగులు,ఉపాధ్యాయులు తీవ్ర కలత (ఆందోళన) చెందారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ చూపాలని,వారి కలలను సాకారం చేయాల్సిన ఆవశ్యకత ప్రభుత్వం పై ఎంతైనా ఉందని ఈ రకంగా రాం. రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.

# వివాహ వేడుకలకు హాజరైన డి సి సి ప్రధాన కార్యదర్శి పట్ల చంద్రశేఖర్ రెడ్డి.

(తెలంగాణ వీణ నారాయణఖేడ్)

నారాయణఖేడ్ సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామం కిషన్ నాయక్ తండా బిక్కునాయక్ కూతురి పెళ్లి కార్యక్రమం లో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి నారాయణాఖేడ్ నియోజకవర్గంలో సిర్గాపూర్ మండలం కిషన్ నాయక్ తండా ఆప్తుడు బిక్కునాయక్ కూతురి వివాహ వేడుక కార్యక్రమం లో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని వారి కుటుంబ ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఈశ్వరప్ప మాజీ సర్పంచ్. మాణిక్ .బి రాజు. అశోక్ పాటిల్..తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుంది

## -విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడిన చదువు అన్నారెడ్డి

(తెలంగాణ వీణ అక్టోబర్ 20)

దేవుళ్ళ మీద ఒట్లు వేసి ఓట్లు అడిగిన సీఎం రేవంత్ రెడ్డికి రైతు రుణమాఫీపై ద్యాస లేదని, సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్లపై ఒట్టు వేస్తే ఆ దేవుళ్లే భయపడుతున్నాయని, ఇంత దివాలకోరు, దగాకోరు ప్రభుత్వాని ఎక్కడా చూడలేదని, రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలయ్యే వరకు రైతుల పక్షాన నిలబడి బీఆర్ఎస్ పార్టీ తరపున నిరసనలు, ఆందోళనలు, పోరాటాలు చేస్తామని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఎగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని సర్పంచుల ఫోరం మొగుళ్లపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం పచ్చి అబద్ధాలు చెబుతూ..ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తుందే తప్పా..ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయిందని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రదర్శింపబడుతున్న GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు

అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

8328209811
9703024024

# సదాశివపేట లో బి ఆర్ ఎస్ నిరసన కార్యక్రమం

## రైతు భరోసా ఎగవేత ....అందుకే నిరసన

## కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

సంగారెడ్డి జిల్లా
తెలంగాణ వీణ

....సదాశివపేట .ఆదివారం. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ గారి పిలుపుమేరకు సంగారెడ్డి శాసన సభ్యుడు శ్రీ చింతాప్రభాకార్ ఆదేశంతో ఆదివారం సదాశివపేట మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగోళ్ల ఆంజనేయులు ఆధ్వర్యములో .రైతు నిరసన కార్యక్రమం చేపట్టారు..రైతులతో కలసి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల కండువాలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పెద్దగొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ.ఎన్నికల సమయములో అమల్ కానీ హామీలు చెప్పి గద్దె నెక్కిన తరువాత రైతులకు వర్షాకాలం పూర్తి అయిన రైత్ భరోసా రైతులకు అందని ద్రాక్షలా మారిందని మండిపడ్డారు.రైతు2 లక్ష ల రుణమాఫీ చేశామనీ ముఖ్యమంత్రి రెవంతురెడ్డి చెబుతుంటే .మరో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇంకా రుణ పూర్తి కాలేదు కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయని చెప్పడాన్ని చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకరికి మాటపై ఒకరికి సఖ్యత లేదు అని ఇట్టే అర్థమవుతుంది యిప్పటి కైన ఇచ్చిన మాట ప్రకారం రైతులకు వెంటనే రైతు భరోసా వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమములో.మాజీ ఏం పీ పీ యాదమ్మ కిష్టయ్య.మాజీ ఏం పీ టీ సి లు సుధాకర్.సంతోష్.రవి అహ్మద్ మాజీ.సర్పంచులు లక్ష్మారెడ్డి రాములు కుమార్.సలావుద్దీన్.అశోక్. పెద్ద గొల్ల శ్రీహరి.నవీన్ కుమార్.సంగమేశ్వర.రమేష్ రాజశేఖర్ రెడ్డి సొసైటి వైస్ చైర్మన్ పొండ్నాయక్.డైరెక్టర్ విఠల్





రెడ్డి.నాయకులు శివకుమార్.కరుణాకర్.నర్సింలు.మహేం దర్.రమేష్.నబీ సాబు.సురెడ్డి హరిపోద్దిన్.జంగయ్య గౌడ్.మనే య్య.స్వామి.నర్సింలు.బాలయ్య మధుకర్ రెడ్డి . అక్షయ కుమార్. సర్వేశ్వర.సంగన్న.తదితర నాయకులు పాల్గొన్నారు


# హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో దొంగతనాలు...

## పోలీసులకు దొంగతనాలు సవాలుగా మారుతున్న వైనం

తెలంగాణ వీణ హత్నూర
అక్టోబర్ 20:

హత్నూర మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గత కొన్ని నెలలుగా దొంగతనాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి .వివరాల్లోకి వెళితే మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు రాత్రి అయితే చాలు దొంగలు ఎవరు ఏ వైపు న వస్తారో తెలియక వివిధ గ్రామాల ప్రజలు బిక్కు బిక్కు మంటూ కాలం వెల్ల తీస్తున్నారు .దొంగలు హత్నూర పోలీసులకు సవాలుగా మారుతున్నారని ఆయా గ్రామల ప్రజలు. పెర్కొంటున్నారు... దొంగతనాలు జరుగుతున్నప్పటికీ, నెలలు గడిచినా వారిఆచూకి మాత్రం పోలీసులు కనుక్కొ లేక పోతున్నారని బాదితుల అవేదన వ్యక్తం చేస్తూన్నారు. ఇంట్లో దొంగతనం జరిగినా, ద్విచక్రవాహనాలు దొంగతనం జరిగి నెలలు గడుస్తున్నా పోలీసులు మాత్రం, దొంగలను పట్టుకో లేకపోతున్నారని బాదితులు వాపోతున్నారు.. దొంగలను పట్టుకోవడంలో స్థానిక పోలీసులు తగినంత శ్రద్ద చూపడంలేదని వారు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం అధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్న నేపధ్యంలో, నెలలు గడిచినా దొంగల ఆచూకీ లభించకపోవడం ఎమిటిని వారు ప్రశ్నిస్తున్నారు. హత్నూర మండలంలోని పన్యాల గ్రామాంలో ఒకే రోజ తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తూ మూడు నాలుగు ఇండ్లలో ఏకకాలంలో దొంగతనం జరిగిందని ఆగస్టు నెల నుండి సెప్టెంబర్ నెల వరకు నెలకు ఒక్కసారి గ్రామంలో తాళం వేసిన ఇండ్లలో దొంగతనం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. ఐనా ఇప్పటి వరకు ఒకరి చోరి సోత్తు కూడ రికవరీ కాలేదని వారు వాపోతున్నారు. దౌల్తాబాద్ గ్రామానికి చెందిన తూర్పటి రమేష్ ద్విచక్రవాహనం గత నవంబర్ 1న దొంగతనానికి గురైందని, మూడు నెలల క్రితం దౌల్తాబాద్లో సురేష్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం, రెండు నెలల క్రితం ,వి.రాజు ద్విచక్రవాహనం దొంగ తనానిని గురైందని, అలాగే తారకం పేటకు చెందిన షటారి పోచయ్య పల్సర్ బైకు ఆగస్టు నెలలో చోరీకి గురైందని,గత ఆగస్టునెల 20న, హత్నూర మండలంలోని తహెరాఖాన్పేట గ్రామానికి చెందిన వంజరి అంజనేయులు ఇంట్లో, ఎవరూ లేని సమయంలో దొంగలు దొంగతనానికి పాల్పడి ఇంట్లోని 15 తులాల బంగారం, 80 వేల నగదును దోచుకొని పోయారు. ఐన ఇప్పటి వరకు దొంగలు పట్టు బడలేదు. అని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరిగినా చోరిసోత్తు రికవరి కాలేదు. అని వారు పోలీసులను వేడుకుంటున్నారు ఇప్పటికైనా తమ ఇండ్లలో జరిగిన దొంగ తనాల్ని ,చేసిన దొంగలని పట్టుకొని తమకు న్యాయం చేయాలని వివిధ గ్రామాల ప్రజలు పోలీసులను వేడుకుంటున్నారు.ఇవి కొన్ని సంఘటనలు మాత్రమేనని ఇంకా తెలియని, కొన్ని వెలుగులోకి రానివి ఉన్నాయని బాదితులు పెర్కోంటున్నారు. సోమవారం దౌల్తాబాద్లో జరిగిగే సంతలో శనివారం హత్నూరలో జరిగే వారంతపు సంతలలో సెలఫోన్లు పోగోట్లుకున్న వారి సంఖ్య పదుల సంఖ్యలో ఉంటుందని, సంతలలో జరిగే సెల్ఫోన్ దొంగలకు పోలీసుల భయం లేకుండా పోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈవిషయమై హత్నూర ఎస్.ఐ.సుభాష్ ను వివరణ కోరగా దొంగలను పట్టుకునేందుకు శాఖ పరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రాజు ద్విచక్రవాహనం గుర్తించామని స్వాధీనం చేసుకోవాల్సి ఉందని, వంజరి అంజనేయులు దొంగతనం కెసు వేగంగానే విచారణ జరుపుతున్నామని అనుమా నితున్ని గుర్తించామని, పట్టుకోవాల్సి ఉందని అన్నారు. సిబ్బంది తగినంత లేనందున సంతలలో దొంగలను గుర్తించ లేక పోతున్నామని, తగిన శ్రద్ధ చూపడంలో అశ్రద్ధ అనే ఆరోపణల్లో వాస్తవం లేదని ఎస్.ఐ.సుబాష్ అన్నారు.





# నూతన కమిటీల ఏర్పాటు సదస్సు

తెలంగాణ వీణ కూసుమంచి
అక్టోబర్ 20

ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని కొండాపురం గ్రామ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ ఎంఎస్పి నూతన కమిటీల నిర్మాణ సదస్సును ఈరోజు ఉదయం 10 గంటలకు గ్రామంలోని బంగారు మైసమ్మ ప్రాంగణంలో సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది నోవెల్ కిషోర్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి వంగూరు ఆనందరావు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జీవో అమలు విధానాన్ని పక్కనపెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామకాలను చేపట్టి డీఎస్సీ ఉద్యోగ నియామక పత్రాలను అమలు చేయటం అనేది మాదిగ మాదిగ ఉపకలాలకు ఇచ్చిన మాటను విస్మరించి నేడు మాలలను అందలా లెక్కిస్తూ నయవంచన చేస్తున్నాడని స్వయాన ముఖ్యమంత్రి ముఖ్య మంత్రి హెూదాలో నిండు అసెంబ్లీలో తను ఇచ్చిన మాటకే విలువ లేకుండా చేసుకున్నాడని స్పష్టం చేసినారు కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ మాదిగ మాదిగ ఒప్పుకులాల ప్రజలపట్ల వ్యవహరిస్తున్న తీరును బట్టి చూస్తే ఈ రాష్ట్రంలో దేశంలో మాదిగ మాదిగ ఉపకులాలకు అన్యాయం జరిగింది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ హయాం కాలంలోనే అని మాదిగలు మాదిగ ఒప్పుకులాల ప్రజలు ఎక్కువ మోసపోయింది కాంగ్రెస్ పార్టీతోనేనని ఏనాటి నుంచో ఏనాటి వరకు అది రుజువైతూ వస్తూనే ఉందని ప్రస్తుత డీఎస్సీ నియామకాల్లో అది ఇంకా మరింత స్పష్టంగా తేటతెల్లమైందని స్పష్టం చేస్తున్నాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ విధానాలు జరగబోయే ఉద్యోగ నియామకాల్లో ఇదే విధానాన్ని పాటిస్తూ ముందు వెళితే తగిన సమయంలో తగిన బుద్ధి చెప్పటం ఖాయమని ఈప్పటికైనా కళ్లు తెరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాలను మానుకొని సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేయటానికి ముందుకు రావాలని లేని ఎడల మాదిగ మాదిగ ఒప్పుకులాల ప్రజలఆగ్రహానికి బలికాక తప్పదని స్పష్టం చేస్తున్నాము ఈనెల 25వ తేదీన తెలంగాణ జిల్లాల పర్యటనలో భాగంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పర్యటనలో భాగంగా మొట్టమొదటి జిల్లా పర్యటన ఖమ్మం జిల్లా నుండే ప్రారంభమైతుంది కాబట్టి 25న ఖమ్మం జిల్లా పట్టణ కేంద్రంలో మందకృష్ణ మాది గారి పర్యటనను జిల్లాలోని మాదిగ మాదిగ ఒప్పుకులాల ప్రజలు ముఖ్యంగా మాదిగ విద్యార్థులు మాదిగ విద్యార్థినీలు మాదిగ ఉపకులాల విద్యార్థిని విద్యార్థులు నిరుద్యోగులు వేలాదిగా పాల్గొని మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాము ఈ గ్రామ కమిటీల నూతన నిర్మాణ కమిటీల అధ్యక్షులుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ కమిటీ అధ్యక్షులుగా కనకం వీరబాబు మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా కిన్నెర వంశీ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గ్రామ కమిటీ అధికార ప్రతినిధిగా నోవెలు కిషోర్ మాదిగను ఉపాధ్యక్షులుగా చెరుకుపల్లి నాగేంద్రబాబు మాదిగను చింతరాల లక్ష్మీనారాయణ మాదిగ ప్రధాన కార్యదర్శిగా కొర్ని లాలయ్య మాదిగ కనకంలాయ మాదిగ సహాయ కార్యదర్శిలుగా కన కం మహేష్ మాదిగ గుండె ఉపేంద్ర మాదిగ కనకం చందు మాదిగ కిన్నెర నరేంద్ర మాదిగ కిన్నెర వీరయ్య మాదిగ కమిటీ సభ్యులుగా వేమూరి రాజేంద్రప్రసాద్ మాదిగ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీల గౌరవ సలహాదారులుగా కనకం భద్రయ్య మాదిగ కొర్ని వెంకట్ నారాయణ మాదిగ కనకం లచ్చయ్య మాదిగ కిన్నెర శ్రీను మాదిగ కిన్నెర వెంకటేశ్వర్లు మాదిగ చింతరాల వెంకటకృష్ణ మాదిగ వేమూరి అశోకు మాదిగ కే వినోద్ మాది గ లను నియమించటం జరిగినది ఈ గ్రామ కమిటీ నిర్మాణ సదస్సులో గ్రామ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.

# రాజ్యాధికారం దిశగా ముదిరాజ్ సమాజం ఎదగాలి..

## - కుషాయిగూడలో ఘనంగా అలాయ్- బలాయ్ ..




**తెలంగాణ వీణ , కాప్రా :**

తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్న ముది రాజులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీ యంగా మరింత ఎదగాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. దసరా పండుగ ఉత్సవాలను పురస్కరించు కొని కుషాయి గూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చక్రిపురంలోని సిరి గార్డెన్ లో నిర్వహించిన అలాయ్- బలాయ్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. ముదిరాజుల సంక్షేమా నికి , సమస్యల పరిష్కారానికి తాము ఎల్లవేళలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ముదిరాజుల ఐక్యతే వారిని అభివృద్ధి దిశగా నడిపిస్తుందని వారు స్పష్టం చేశారు. ముదిరాజుల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి తమ వంతు సాయం చేస్తామన్నారు. అయితే స్థలాలు ఉంటే భవన నిర్మాణానికి నిధులను అందజేస్తామని వెల్లడించారు. ఇక ముదిరాజ్ విద్యార్థుల విద్య , వైద్యం తదితర సౌకర్యాల కల్పనలో ముందుంటామన్నారు. ఈ సందర్భంగా మన ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకుడు నీలం మధు ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షులు పండుగ బాలు ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కృపాసాగర్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోర రవికాంత్ ముదిరాజ్, తదితరులు మాట్లాడుతూ... రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వర్గంలో ఉన్న ముదిరాజులను బిసి- డి నుంచి బిసి ఏ గ్రూపులోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలన్నీ ముదిరాజులను విస్మ రించా యని, రాజకీయంగా ఎలాంటి అవకాశం కల్పించలేదన్నారు. రాజ్యాధి కారం కోసం ముదిరాజులు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజుల సంక్షేమానికి సమస్యల పరిష్కారం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ప్రతినిధులు కీసర గుట్టలో రెండు ఎకరాల భూమిని, శాశ్వత భవన నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులను ఇవ్వాలని, తమ ఈ విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఇక గత మూడేళ్లుగా అలాయి బలాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కుషాయిగూడ ముదిరాజ్ సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ముదిరాజ్ సంఘం నాయకులు గణేష్ ముదిరాజ్, నగేష్ ముదిరాజ్, విజయ్ ముదిరాజ్ , కుషాయిగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పిట్టల నాగరాజు ముదిరాజ్, గడ్డల పాండు ముదిరాజ్, ప్రేమ్ ముదిరాజ్ , శేఖర్ ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది......!

## మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ........!!

**- రైతుల ఖాతాలలో రైతు భరోసా వేయాలి**

**-రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది.**

**బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు సోమారపు రాజయ్య డిమాండ్**

**సైదాపూర్ అక్టోబర్20 తెలంగాణ వీణ**

తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం . ఈ ఖరీఫ్‌కు రైతు భరోసా లేనట్టే. రైతు భరోసాపై సబ్ కమిటీ వేశాం.ఆ కమిటీ రిపోర్ట్ వచ్చాక వచ్చే సీజన్ నుంచి రైతు భరోసా వేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై రాష్ట్ర రైతుల కు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి పార్టీ వర్కింగ్ మాజీమంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా ఆదివారం సైదాపూర్ మండల కేంద్రంలోని హుజురాబాద్ హుస్నాబాద్ ప్రధాన రహదారిపై బి అర్ ఎస్ ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోమవారపు రాజయ్య ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వపై నిరసన తెలిపి ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని పార్టీ అధ్యక్షులు. ఈ వాన కాలం పంటకి రైతు భరోసా కింద ఎకరానికి 7500 తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులు పక్ష మున నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

ఎన్నికలలోఆచరణకు సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతులను నిలువునా మోసం చేస్తోందన్నారు. ఎకరానికి 7, 500 రైతులకు పెట్టుబడి సాయంకింద ఇవ్వకుండా రైతులకు కన్నీళ్లు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది. అని అన్నారు. వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వీపు చింతపండు చేస్తారు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే.పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశారు. కాంగ్రెస్ పార్టీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన ఏరైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు...ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే.ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేశారు.





ఈ కార్యక్రమంలో సైదాపూర్ మాజీ ఎంపీటీసీ తొంట ఓదెలు, మాజీ సర్పంచ్ సుశీల తిరుపతి గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, రావుల రవీందర్ రెడ్డి , ఎగ్లాస్పూర్ మాజీ సర్పంచ్ చిక్కుల సంపత్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పైడిపల్లి రవీందర్ గౌడ్ , వర్నే మోహన్ రావు, సుద్దాల నర్సింగ్,పిల్లి కొమురయ్య,మాదం స్వామి, వంగ రాజయ్య, నమిండ్ల రాజు, దుద్దనపల్లి మాజీ ఉపసర్పంచ్ హరీష్, సురేష్,చాడ ఆదిరెడ్డి, కొంకట సంపత్, దోకిడి తిరుపతి, మాచ మల్ల నారాయణ, వెంగళ రవి, పరకాల నారాయణ, అందే అనిల్, మేడవేని రవీందర్ జితేందర్ రెడ్డి దొరికిన రమేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా రాష్ట్ర నాలుగో మహాసభ

**తెలంగాణ వీణ గరిడేపల్లి అక్టోబర్ 20 :**

అక్టోబర్ 21 ,22 ,23 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి పిలుపునిచ్చారు ఆదివారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం సీపీఎం కార్యాలయం ముందు రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి జండా ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి మహిళా సంఘం సభ్యురాలు భూతం సరిత, పాలెల్లి వీరమ్మ, జుట్టు కొండ కళమ్మ ,బొల్లేపల్లి రాములమ్మ ,ఆవుల సైదమ్మ, ఆవుల సరోజన ,ఆవుల ఎంకమ్మ, వట్టియాల ఉమా, ఎల్లాల పిచ్చమ్మ, జుట్టు కొండ సీతమ్మ, బాదే ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ ఉద్యోగం పొందిన అల్లి నగర్ వాసికి ఘనంగా సన్మానం.

**జన్నారం 20 అక్టోబర్ (తెలంగాణ వీణ)**

జన్నారం మండలంలోని అడవిలో గల మారుమూల గ్రామం అయినా అల్లినగర్ చెందిన పేద గోండు గిరిజన కుటుంబం నుండి వచ్చిన ఆదివాసి బిడ్డ రాయిసిడం శ్రీహరిగత డి ఎస్ సిలో జిల్లా లో 11వ ర్యాంక్ రావడం ఎస్టీ కేటగిరి లో 1వ సాధనం లో ఉండడం స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ ఎన్నికైన సందర్భంగా జన్నారం మండలా ఆదివాసి నాయకులు, ఆయా సంఘాల, ఉపాధ్యాయులు కలిసి సన్మానించడం ఆదివారం ఘనంగా సన్మానించారు.

ఈ సన్మాన కార్యక్రమం లో నాయకులు తుంరం పవన్, (రాయి సెంటర్ ) పూసం సోనేరావు, మండాడి బహదూర్షా,రాయిసిడం కాళీ, ఊర్వేత ధర్మ, ఆడాయి హన్మంత్ రావు, ఆత్రం నర్సింగారావు, తోడసం గంగు, మండాడి ననేశ్వర్, మాడవి నాగార్జున్, కుర్సెంగా శ్రీనివాష్, కనక ధర్మారావు, మర్సుకోల వసంత్, పంద్ర బీర్ షా ( టీచర్), మెస్రం కిషన్ రావు ( టీచర్), పంద్రం బాపురావు ( టీచర్), చంద్రమౌళి ( టీచర్) తదితరలో పాల్గొన్నారు.













# కన్నడ నటుడు కిచ్చా సుదీప్‌కు మాతృవియోగం

**ఆదివారం ఉదయం బెంగళూరులో మృతి**

**సంతాపం తెలియజేస్తున్న అభిమానులు, సినీ పరిశ్రమ**

**సుదీప్ కుటుండానికి సానుభూతి తెలియజేసిన పవన్‌కల్యాణ్**

తెలుగులో ఈగ చిత్రంతో సుపరిచితుడైన కన్నడ నటుడు కిచ్చా సుదీప్ కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తల్లి సరోజా సంజీవ్ (86) ఆదివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె బెంగళూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మరణించారు. ఈ విషయాన్ని సుదీప్ కుటుంబ సభ్యులు నిర్ధారిస్తూ... సుదీప్ తల్లి సరోజా సంజీవ్ ఆసుపత్రిలో ఉదయం 7గంటలకు కన్నుమూసినట్లుగా తెలిపారు.

# రాస్త్రారోకో నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

**తెలంగాణ వీణ, అక్టోబర్ : 20**

రెబ్బెన : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి, రాస్తా రోకో నిర్వహించారు. బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు వెయ్యకుండా రైతుల పట్ల ప్రభుత్వం తీరును నిరసిస్తూ నిరసన తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బీమా, ఇలా ఏ పథకానికైనా ఆలస్యం జరగకుండా ఎప్పటికప్పుడు రైతులకు మరియు ఇతర పథకాలు అర్హత ఉన్నా వారందరికీ పథకాలను అందించేవారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం కూడా ఇస్తానని ఒప్పుకున్నారు, ఇప్పటికీ ఆ పథకాలు అందుబాటులో రాలేదని నిరాసన తెలుపుతున్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి 15 వేల రూపాయలు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులతో పాటు రైతులు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## బిడ్డల చైర్మన్ మరియు కాంగ్రెస్ నాయకులు

**అక్టోబర్ 20 తెలంగాణ వీణ**

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో బి.వి.రెడ్డి ఫంక్షన్ హాల్ నందు బోల్లంపల్లి సుధాకర్ రెడ్డి-రమాదేవి గార్ల కుమార్తె నిశ్చితార్థం వేడుకలలో వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు , రామసహాయం వెంకటరెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నిఖిత రెడ్డి-రాకేష్ రెడ్డి లను ఆశీర్వదించారు..



# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ వద్ది రాజు

**తెలంగాణ వీణ ఖమ్మం అక్టోబర్ 20**

సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య కుమారుడు భార్గవ్- చిద్విత సాయిల రిసెప్షన్ ఖమ్మంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ రిసెప్షన్ కి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబసభ్యులతో కలిసి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు ఆశీస్సులు అందజేశారు. ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ,పెద్దన్న వద్దిరాజు కిషన్, కుమారుడు నాగరాజులతో కలిసి నూతన వధూవరులు భార్గవ్-చిద్విత సాయిలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీ నామ నాగేశ్వర్ రావు,ఎమ్మెల్సీ తాతా మధు తదితరులు ఈ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు, వెంకట వీరయ్య-మహాలక్ష్మీలకు హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు

# జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

## -సమస్యలపై పోరాటం తప్పదు-రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

## -టీడబ్ల్యూజేఎఫ్ చేరిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జర్నలిస్టులు

**తెలంగాణవీణ , హైదరాబాద్ :**

సమాజంలో భాధ్యత గల పౌరులుగా జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య కోరారు. అదే సమయంలో జర్నలిస్టులపై జరిగే దాడులను ఐక్యంగా ఎదుర్కొంటూ హక్కుల కోసం జాగృతమై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం జెన్నారంలోని పీఆర్ టీయూ భవన్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సభ్యత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ప్రత్యామ్నాయ యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూనే, జనం సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు తమ హక్కుల కోసం సంఘటితంగా ఉండాలని అన్నారు. నిరంతర అధ్యయనం, ప్రజా సమస్యలపై కథనాలు అందిస్తూ సమాజంలో తమకంటూ స్థానం పొందాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పదేళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయని, గత




ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేశాయని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను ఇప్పటికే కొత్త ప్రభుత్వానికి విన్నవించామని, ప్రభుత్వం ఏర్పడి పది మాసాలు గడిచినా ఇంత వరకు పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, పెన్షన్ స్కీం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఫెడరేషన్ పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న ఇతర జర్నలిస్టు సంఘాలకు ప్రత్యామ్నాయం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం ఇదేనని అన్నారు. కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వంలో పదవులు పొంది పాలకులకు తలొగ్గుతూ జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తున్నాయని, పదవులు, పైరవీల కోసం జర్నలిస్టులను పావులుగా వాడుకుంటున్నారని విమర్శించారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తిచేసి హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ గుడిగ రఘు, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్, బిక్షపతి, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తొట్ల మల్లేశ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంఘం పాదయాత్రకు మద్దతు తెలిపిన

## టీఆర్ఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మరిపల్లి నారాయణ.

**ఉద్యమకారులకు తక్షణమే 250 గజాల స్థలం కేటాయించాలి ? పెద్దింటి రాజు**

**ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి?మతులపురం శేఖర్**

**(తెలంగాణ వీణ కరీంనగర్ అక్టోబర్ 20)**

అదిలాబాద్ పట్టణం కొమరం భీం చౌరస్తాలో ఉన్న అమరవీరుల స్థూపం నుంచి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ వరకు పాదయాత్ర చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం అధ్వర్యంలో కొనసాగుతున్న పాదయాత్ర ముఖ్యమైన డిమాండ్ లైనా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా పనిచేసిన ఉద్యమకారులను గుర్తించి 250 గజాల స్థలం కేటాయించాలి, పెన్షన్ సౌకర్యం కల్పించాలి ఇతరత్రా సదుపాయాలు కల్పించాలని ఏవిదంగా నైతే జార?ండ్ రాష్ట్ర ఏర్పడిన తరువాత ఉద్యమకారుల కోసం కమీషన్ ను ఏర్పాటు చేసి అనేక సౌకర్యాలు కల్పించినట్లు తెలంగాణ



ఉద్యమకారులకు కూడా కల్పించాలని కోరుతూ..పాదయాత్ర ప్రారంభించిన నేపథ్యంలో,ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న ఇచ్చిన సమాచారం మేరకు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర యూత్ సంయుక్త కార్యదర్శి పెద్దింటి రాజు, జిల్లా అధ్యక్షులు మరిపల్లి నారాయణ,మండల యూత్ అధ్యక్షులు మతులపురం శేఖర్ మద్దతు తెలియజేస్తూ తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం,పండుగల సాయన్న సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు కృష్ణకు శాలువాతో సన్మానించారు...పాదయాత్రలో పాల్గొన్న వారిలో సీనియర్ ఉద్యమకారులు ఇస్లామోద్దీన్, జగిత్యాల జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు గంగాధర్, మహబూబ్నగర్ కళాకారుల సంఘం అధ్యక్షులు బాల్ చందర్, నరేష్, శ్రీనివాస్, వెంకటయ్య, రాములు, అశోక్ తదితరులు హాజరయ్యారు.






# జమిలి ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తి కె విరుద్ధం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం

**మెదక్, అక్టోబర్ 20:(తెలంగాణ వీణ),**

మెదక్ జిల్లా కేంద్రంలోని కేవలం కిషన్ భవనంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్ గారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ . దేశంలో జెమిలి ఎన్నికలు నిర్వహించడంలో ప్రజాస్వామ్యానికే ప్రమాదం అని రాజ్యాంగానికి స్ఫూర్తిదాయకం కాదని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. బిజెపి జెమిలిఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడం సరికాదన్నారు నాడు నెహ్రూ అంబేద్కర్ లాంటి నేతలు ఉన్నప్పుడే జమిలి ఎన్నికలు జరిగాయి. అన్న వాదనకు పసలేదని అన్నారు. ఇక్కడ చిన్న ఎన్నికలు కాదు సహజ గ్రామంలో యాదృచ్ఛికంగా ఎన్నికలు ఒకేసారి వస్తే వచ్చే ప్రమాదం ఏమి లేదు1951-62 మధ్య జరిగిన ఎన్నికలు అట్లా జరిగినవే కేంద్ర పాలకులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 ను దుర్వినియోగం చేసి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేశారు దాని ఫలితంగానే జెమిలి ఎన్నికలకు అవకాశం లేకుండా పోయింది ఆర్టికల్ 356ను రద్దు చేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు గత కాంగ్రెస్ బాటలోనే కేంద్ర బిజెపి సర్కారు కూడా 356 వా అధికారాన్ని దుర్వినియోగం చేయడం చూస్తూనే ఉన్నాం . యా దృచ్ఛికంగా ఒకేసారి ఎన్నికలు వస్తే శాంతి భద్రతల సమస్యలు. పోలీస్ బలగాల అందుబాటు తగినంత ప్రభుత్వ యంత్రాంగం లాంటి ఆచరణ సమస్యలే తప్ప విధానపరమైన ఇబ్బందులు ఉండవు ఒకేసారి ఎన్నికల కోసం రాజ్యాంగాన్ని సవరించడం చట్టం చేయడమే ప్రమాదం రాజ్యాంగాన్ని సవరిస్తే జెమినీ ఎన్నికల కోసం కొన్ని శాసనసభల కాలం పూర్తికాకుండానే రద్దు చేయాలి. మరికొన్ని శాసనసభలో కాల పరిమితిని పొడిగించాలి . ఈ రెండు అప్రజా స్వామీకమే పొడిగించే బదులు గవర్నర్ లేదా రాష్ట్రపతి పాలన వేయించడం మరింత ప్రజా స్వామీకం రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం చేయడమే అన్నారు . రాష్ట్ర హక్కులను అధికారాలను తృణీకరించడమే అన్నారు. ఐదేలు పూర్తికాకుండానే ప్రభుత్వం కూలిపోతే మిగిలిన కాలానికి గవర్నర్ లేదా రాష్ట్రపతి పాలన కూడా ప్రజాస్వాదికమే అని అన్నారు ప్రజాస్వామ్యతంగా ఎన్నికైన ప్రభుత్వం లేని రద్దుచేసి మరోసారి ప్రజాభిప్రాయం కోరే అవకాశం ఉండదు అని అన్నారు ప్రభుత్వం మెజార్టీ కోల్పోయి ప్రత్యర్మయానికి అవకాశం లేనప్పుడు మళ్ళీ ప్రజా కోరే అవకాశం కూడా లేదని అన్నారు ఇప్పటికైనా బిజెపి కేంద్ర ప్రభుత్వం జెమిని ఎన్నికల విధానాన్ని మర్చిపోవాలని అన్నారు డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలని అన్నారు ఆయిల్ ధరలు తగ్గిన బిజెపి ప్రభుత్వం ఏజెంట్ల జేబులు నింపడానికి పెట్రోల్ డీజిల్ ధరలను దేశంలో తగ్గించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ భక్తులకు అప్పరంగా అమ్ముతుందని అన్నారు దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చినంక ఒక్క ఉత్పత్తి సంస్థలు కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రారంభించాలని అన్నారు ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అమ్మకానికి పట్టిందని అన్నారు కేంద్రంలో బిజెపి మతవిద్వేషాలు తో రాజకీయం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే మల్లేశం జిల్లా కమిటీ సభ్యులు కే నాగరాజు జె సంతోష్ అజయ్ నాగమణి రాఘవ యాదమ్మ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## 20 ఈనెల 27 జరిగే సిపిఎం మహాసభను

# జయప్రదం చేయండి

**తెలంగాణ వీణ కూసుమంచి అక్టోబర్ 20**

ఈనెల 27న పిండిప్రోలు జరిగే సిపిఎం మండల మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ మండలంలో విస్తృత ప్రచారం తిరుమలయపాలెం మండలం పిండిపూలు గ్రామంలో ఈనెల 27వ తారీఖు నాడు మండల మహాసభలు నిర్వహిస్తున్నట్లు యొక్క మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ వెదల చెరువు కేశవాపురం పిండిపోల్ తిట్టలపాడు దమ్మాయిగూడం తిప్పారెడ్డిగూడెం తదితర గ్రామాల్లో గ్రూప్ మీటింగ్ ల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టారు యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఈనెల 27వ తారీఖున జరిగే పార్టీ మండల మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ మహాసభలకు ముందుగా బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఈ యొక్క సభలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు మహాసభకు ముందుగా భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు అని తెలిపారు యొక్క మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండి రమేష్ బుగ్గ వీటి సరళ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ తదితరులు హాజరవుతున్నారు యొక్క మహాసభల్లో భవిష్యత్తులో నిర్వహించబోయేటువంటి ఉద్యమ కర్తవ్యాల గురించి చర్చించి ఉద్యమాన్ని ముందు దేశం పోవడం కోసం ప్రణాళిక రచిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ యొక్క సభలో కళాకారుల ఆటపాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకుడు తుళ్లూరు నాగేశ్వరావు మెకినాటి వెంకటరావు రేపాకుల వెంకన్న 14 సుధాకర్ అప్పుల ప్రసాద్ దొడ్డలింగస్వామి నాగాడ్ సురేష్ దొండేటి నిర్మలరావు దొండేటి రామయ్య గారు కోట్ల వాసయ్య పప్పుల ఉపేందర్ రమణ బోయిన రవి పిట్టల పాపారావు చల్ల వెంకటేశ్వర్లు పప్పుల చెన్న ఉపేందర్ కాంపాటి బాబురావు చామకూరి వీరన్న వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు



# రైతు భరోసా ఉన్నట్లా..? లేనట్లా..?

**-చిట్యాల వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్**

**( తెలంగాణ వీణ అక్టోబర్ 20 )**

బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతుబంధు కింద ఇచ్చే 10 వేలు రైతులకు ఏమాత్రం సరిపోవడం లేదని..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని ఎన్నికల ముందు ప్రగల్భాలు పలికి.. రైతులకు 2 లక్షల రుణమాఫీతో పాటు రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని మాయమాటలు చెప్పి రైతుల ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని, అదేవిధంగా రైతు భరోసా ఉన్నట్లా..? లేనట్లా..? ఏదో విషయాన్ని రైతులకు తెలియజేయాల్సిన అవసరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు బీఅర్ఎస్ పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు నేతృత్వంలో మండల కేంద్రంలో నిరసన చేపట్టి, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్ళపల్లి మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్యలు మాట్లాడారు. 6 గ్యారంటీలతో 420 హామీలను ఇచ్చి ప్రజలను, రైతు భరోసా..రైతు రుణమాఫీ పేరుతో రైతులను, రెండు లక్షల ఉద్యోగాల పేరుతో విద్యార్థులను, యువకులను మభ్యపెట్టి ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వీరందరిని నిట్టనిలువునా మోసం చేసిందన్నారు. రైతు భరోసా నిధులను వెంటనే రైతుల అకౌంట్లో వేయాలని, మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 2500 ఇప్పటి వరకు ఇచ్చిన పాపాన పోలేదన్నారు.




రైతు లేనిదే రాజ్యం లేదని కేసీఆర్ రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే..కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వాటిని అమలు చేయకపోగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇప్పటికైనా రైతు భరోసా నిధులను రైతుల అకౌంట్లో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తుందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిసిల్ల గ్రామ మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నరహరి వెంకట్ రెడ్డి, కొర్కిశాల మాజీ సర్పంచ్ దానవేని రాములు మరియు వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిలిస్తే పలుకుతాం 24 గంటలు అందుబాటులో ఉంటాం ....!

- ఖమ్మం, పాలేరు రెండూ కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయ్
- బాధితులు ఏ క్షణమైనా తలుపుతటొచ్చు
- పాలేరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పొంగులేటి బాధ్యత
- కేబీఆర్ నగర్ పర్యటనలో దయాకర్ రెడ్డి

**తెలంగాణ వీణ కూసుమంచి అక్టోబర్ 20**

ఖమ్మం రూరల్ : పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం 24గంటలూ తాము అందుబాటులోనే ఉంటామని... ఏ క్షణం వారు పిలిచినా పలుకుతామని... ఖమ్మం, పాలేరులోని రెండు క్యాంపు కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని... బాధితులు ఏ క్షణమైనా తలుపుతటొచ్చని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. పలు రకాల సమస్యలతో బాధపడుతూ నిత్యం ఎంతోమంది బాధితులు పొంగులేటి కార్యాలయ తలుపుతడుతున్నారని... వెంటనే న్యాయపరమైన సమస్యలన్నింటికీ తక్షణమే పరిష్కారం చూపించి పంపిస్తున్నామని దయాకర్ రెడ్డి తెలిపారు. వరదలు వచ్చినప్పుడు ఇబ్బందులకు గురైన ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామపంచాయతీ పరిధిలోని కేబీఆర్ నగర్ రెండు, మూడు కాలనీల్లో దయాకర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. ప్రస్తుతం వారి స్థితిగతులను పరిశీలించారు. కాలనీలో వేయాల్సిన రోడ్లు, డ్రైనేజీ తదితర వివరాలను స్థానిక నేతలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే వాటిని మంత్రి పొంగులేటి చొరవతో నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలేరు మంత్రి పొంగులేటి సొంతిల్లని కంటికి రెప్పలా కాపాడుకుంటారని హామీ ఇచ్చారు. నియోజకవర్గం మొత్తాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో కొత్త పుంతలు తొక్కించాలనే ధ్యేయంతో మంత్రి పొంగులేటి ముందుకు సాగుతున్నారని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతీ కాలనీకి రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటు చేయిస్తారని తెలిపారు. ఇక్కడి ప్రజల సంక్షేమ బాధ్యత ఆయనదేనని ఎవరూ కూడా అధైర్యపడ్సాన అవసరం లేదని పేర్కొన్నారు. అనంతరం డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందిన ఓ ఉపాధ్యాయురాని సన్మానించారు. పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకలు, ఇతర శు భకార్యాక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, అజ్మీరా అశోక్ నాయక్, బాణోతు కిషోర్ నాయక్, బాణోతు దివ్య, బాణోతు హరి, ధరావత్ నారాయణ, బాణోతు సాయి, గుగులోత్ శ్యామ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ నిషేధిత మూడు ముక్కలాట ఆడుతున్న 6 మందిని అదుపులోకి తీసుకొని స్పెషల్ టాస్క్ఫోర్స్ పోలీసుల దాడులు..

### రూపాయలు 91,270/- సీజ్..

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ వీణ**

జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. గారు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసు బృందాలు.. జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అసాంఘీక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుంది. ఈ దాడులలో భాగంగా ఈ రోజు పటాన్ చెర్వు మండలం ఇంద్రేశం గ్రామంలో కొంత మంది వ్యక్తులు ప్రభుత్వంచే నిషేదించిన మూడు ముక్కలాట (పేకాట) ఆడుతున్నారని సమాచారం అందిన వెంటనే టాస్క్ ఫోర్స్ పోలీసు బృందాలు అక్కడికి చేరుకొని, పేకాట ఆడుతున్న 6 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూపాయలు 91,270 మరియు పేకాటకు వినియోగించిన కార్డ్స్ సీజ్ చేసి, తదుపరి విచారణకై పటాన్ చెర్వు పోలీసు స్టేషన్ కు తరలించనైనది. 1.కుంస నర్సింగరావు తండ్రి జియ్యన్న, వయస్సు: 55 సంవత్సరాలు, వృత్తి: మేస్త్రీ, నివాసం: కిష్టారెడ్డిపేట, పటాన్చెరు. 2. కుంచాల.వెంకటేశ్వర్ తండ్రి అంకమ్మ, వయస్సు: 45 సంవత్సరాలు, వృత్తి : మేస్త్రీ నివాసం ఇంద్రేశం, 3. కుంచాల పోతురాజు తండ్రి అంకయ్య, వయస్సు 43 సంవత్సరాలు, వృత్తి : మేస్త్రీ, నివాసం ఇంద్రేశం, పటాన్చెరు 4. తేనీరు అంకంరాజు తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి : మేస్త్రీ, నివాసం ఇంద్రేశం, పటాన్చెరు 5. ఖాసిం తండ్రి మస్తా, వయస్సు: 31 సంవత్సరాలు , వృత్తి : వ్యాపారం, నివాసం పటాన్చెరు 6. తేనీరు హరిబాబు తండ్రి నాగయ్య, వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి : మేస్త్రీ, నివాసం వనస్థలిపురం, హైదరాబాద్.



